GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 76 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 + https:www.prajarepublic.com + వెల - 1/-
శుక్రవారం 18 అక్టోబర్ 2024

RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# 'సాక్షి'పై పరువు నష్టం దావా కేసు.. విశాఖకు కోర్టుకు హాజరైన మంత్రి లోకేశ్

### పరువు నష్టం దావా కేసులో మంత్రి నారా లోకేశ్ విశాఖ కోర్టులో హాజరయ్యారు.

### గతంలో ఆయన సాక్షి మీడియాపై రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

**విశాఖ,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** పరువు నష్టం దావా కేసులో మంత్రినారా లోకేశ్ విశాఖ కోర్టుకు హాజరయ్యారు. గతంలో ఆయన సాక్షి మీడియాపై రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు.తనపరువుకుభంగం. కలిగించేందుకు అసత్యకథనాలు ప్రచురించారని అందులో పేర్కొన్నారు. తప్పుడు కథనం రాసిన ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ కొంత కాలంగా పోరాటం చేస్తున్నారు. ఆయన తరఫు న్యాయవాదులు శుక్రవారం కోర్టులో వాదనలు వినిపించనున్నారు.



# ఎమ్మెల్యేగా ఉన్న జగన్.. కోర్టుకు వచ్చేందుకు అభ్యంతరమేంటి?: న్యాయవాది సలీం

### కోడికత్తి కేసు విచారణకు నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ హాజరయ్యాడు. న్యాయవాది సలీం, దళిత సంఘాల నేత బూసి వెంకటరావుతో కలిసి విశాఖలోని ఎన్ఐఏ కోర్టుకు వచ్చాడు.



**విశాఖపట్నం,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** కోడికత్తి కేసు విచారణకు నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ హాజరయ్యాడు. న్యాయవాది సలీం, దళిత సంఘాల నేత బూసి వెంకటరావుతో కలిసి విశాఖలోని ఎన్ఐఏ కోర్టుకు వచ్చాడు. ఈ సందర్భంగా సలీం, బూసి వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిగా ఉన్న నారా లోకేశ్ పరువు నష్టం కేసులో కోర్టుకు హాజరయ్యారని.. సాధారణ ఎమ్మెల్యేగా ఉన్న జగన్ ఎందుకు రావడం లేదని సలీం ప్రశ్నించారు. బూసి వెంకటరావు మాట్లాడుతూ జైల్లో ఉన్న వ్యక్తులను కలిసేందుకు వెళ్లినపుడు లేని అభ్యంతరం.. కోర్టులో న్యాయమూర్తి ముందు సాక్షిగా హాజరై వాంగ్మూలం ఇచ్చేందుకు జగన్కు అభ్యంతరమేంటని నిలదీశారు.

# 'ప్రాణాలతో ఉండాలంటే రూ.5కోట్లు ఇవ్వు': సల్మాన్ ఖాన్కు మళ్లీ బెదిరింపులు

### ప్రాణాలతో ఉండాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ బాలీవుడ్ నటుడు సల్మాన్ఖాన్ను బెదిరిస్తూ ఓ వాట్సప్ మెసేజ్ రావడం కలకలం రేపుతోంది.

**ముంబయి,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ అగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. "ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్ ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.కాగా.. సల్మాన్ఖాన్కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్ సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు పన్వేల్ ఫామ్హౌస్లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది.ఇదిలాఉండగా.. సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ గతవారం దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా.. ముగ్గురు దుండగులు సిద్ధిఖీపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్



# బాల్య వివాహాల కట్టడికి సుప్రీం మార్గదర్శకాలు

### బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని వ్యక్తిగత చట్టంతో దెబ్బతీయొద్దని ధర్మాసనం పేర్కొంది.




**అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** బాల్య వివాహాల కట్టడికి సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలను జారీ చేసింది. పర్సనల్ లాతో సంబంధం లేకుండా దాన్ని అమలుచేయాలని సూచించింది.దేశంలో బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఇందుకుగాను కొన్ని మార్గదర్శకాలను సైతం జారీ చేసింది. బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పర్సనల్ లాతో తగ్గించవద్దని వెల్లడించింది. అలాగే ఇలాంటి వివాహాలతో మైనర్లకు వారి జీవితాన్ని ఎంచుకొనే స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించింది. బాల్యవివాహాల నిరోధం, మైనర్ రక్షణపై అధికారులు దృష్టిసారించాలని, చివరి ప్రయత్నంగా నిందితులకు జరిమానా విధించాలని తెలిపింది.'బాల్యవివాహాలను నివారించాలనే వ్యూహాలు వివిధ వర్గాలకు అనుగుణంగా ఉండాలి. బహుళ రంగాల మధ్య సమన్వయం ఉన్నప్పుడే చట్టం విజయవంతం అవుతుంది. పోలీసులు, దర్యాప్తు అధికారులకు దీనిపై శిక్షణ సామర్థ్యాన్ని పెంచాలి. కమ్యూనిటీ ఆధారిత విధానాలు ఉండాలి' అని ధర్మాసనం పేర్కొంది.బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని 2006లో రూపొందించారు. ఈ చట్టాన్ని 1929 నాటి బాల్య వివాహ నిరోధక చట్టం స్థానంలో తీసుకొచ్చారు.

# మూసీ సుందరీకరణ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం: హరీశ్ రావు

### అబద్ధమే ఆశ్చర్యపడేలా సీఎం రేవంత్ గురువారం ప్రెస్మీట్ నిర్వహించారని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు.

**హైదరాబాద్,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** అబద్ధమే ఆశ్చర్యపడేలా సీఎం రేవంత్ గురువారం ప్రెస్మీట్ నిర్వహించారని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. ఎలాంటి ఆలోచన లేకుండా సీఎం మాట్లాడుతున్నారని.. మూసీకి ఆయన ఇచ్చిన నిర్వచనాలు విని జనం నవ్వుతున్నారన్నారు. తెలంగాణ భవన్ లో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్రావు మాట్లాడారు."ప్రెస్మీట్లో సీఎం రేవంత్రెడ్డి ఏఐ టెక్నాలజీని చూపించారు. నీటితో కళకళలాడేలా నదిని బాగు చేయడమే పునరుజ్జీవం. రివర్ఫ్రంట్ ఆదివారాలు చూసి పేదల ఇళ్లపై దాడి చేయడం దుర్మార్గం. మూసీ అంటే ఏంటి.. దాని స్టంట్ ఏంటో సీఎం చెప్పాలి. నదిని శుభ్రం సుందరీకరణ పేరుతో, ఫార్మాసిటీకి మేం సేకరించిన భూమితో చేయడం నుంచే పనులు ప్రారంభం కావాలి. మూసీ రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు" అని హరీశ్రావు విమర్శించారు. అసలు పని వదిలిపెట్టి ఇళ్లు కూలగొట్టడంపై దృష్టిపెట్టారు. శని, సుందరీకరణలో భాగంగానే మేం 31 ఎస్టీపీలు నిర్మించాం. పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా చర్యలు చేపట్టాలి.




# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత

### జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు.


**అమరావతి, అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు. ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ల్గొన్నారు.క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు.రైతు సంఘాలు, నీటి సంఘాలను వైకాపా నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ప్రజలు మనల్ని విశ్వసించారు.. అందరిపై బాధ్యత ఉంది: సీఎం చంద్రబాబు

**గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత సీఎం చంద్రబాబు విమర్శించారు.**



అమరావతి,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాల"దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం.

# దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి: సోమిరెడ్డి

**వైకాపా నేతల మాదిరిగా సహజ వనరులను ఎవరూ దోచుకోరని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి అన్నారు.**



నెల్లూరు,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : వైకాపా నేతల మాదిరిగా సహజ వనరులను ఎవరూ దోచుకోరని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి అన్నారు. ఎవరూ దోపిడీ చేయకూడదన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశమన్నారు. ఆయన ఓర్పును మాటల్లో చెప్పలేమని తెలిపారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు.

# సజ్జలవి పగటి కలలు: తెదేపా ఎంపీ కేశినేని చిన్ని

**అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.**



అమరావతి,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇప్పుడు పోలీస్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వచ్చి అక్రమ కేసులు పెట్టాలని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైకాపా ఇక కనపడదని.. ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.

# ఐదేళ్ల వైకాపా రాక్షస పాలనను ప్రజలుమర్చిపోలేరు: మంత్రి అనగాని

**ఈ సారైనా ప్రతిపక్ష హోదా వస్తుందేమోనని జగన్ ఆశిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.**

అమరావతి,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : ఈ సారైనా ప్రతిపక్ష హోదా వస్తుందేమోనని జగన్ ఆశిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లు వైకాపా సాగించిన రాక్షస పాలనను ప్రజలు మర్చిపోలేరన్నారు. తెదేపా కార్యాలయంపై దాడి జరిగి రేపటికి మూడేళ్లవుతోందని గుర్తుచేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని మంత్రి హెచ్చరించారు.



# పెదకాకాని వద్ద రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య

**గుంటూరు జిల్లాలో ప్రేమజంట బలవన్మరణానికి పాల్పడింది.**



పెదకాకాని,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : గుంటూరు జిల్లాలో ప్రేమజంట బలవన్మరణానికి పాల్పడింది. యువతి, యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పెదకాకాని వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను దానబోయిన మహేశ్(22), నంద్రు శైలజ(21)గా గుర్తించారు.వివరాల్లోకి వెళ్తే.. పెదకాకాని గ్రామానికి చెందిన మహేశ్, నందిగామ మండలం రుద్రవరానికి చెందిన శైలు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. డిప్లొమా చదివిన మహేశ్.. రెండేళ్ల క్రితం హైదరాబాద్ లో ఓ మొబైల్ స్టోర్ లో పని చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న శైలజతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇటీవలే ప్రేమ విషయం ఇరు కుటుంబాలకు తెలిసింది. 10 రోజుల క్రితం యువకుడి తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించారు. యువతి కుటుంబసభ్యులు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. దసరా సమయంలో శైలు, మహేశ్ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం పెదకాకాని సమీపంలో రైల్వే ట్రాక్పై విగత జీవులుగా కనిపించారు.

# నల్గొండ ప్రజలకు మేలు జరగాలంటే మూసీ ప్రక్షాళన తప్పనిసరి : గుత్తా సుఖేందర్రెడ్డి

**నల్గొండ జిల్లా ప్రజలకు మేలు జరగాలంటే మూసీ ప్రక్షాళన తప్పనిసరి అని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అన్నారు.**

హైదరాబాద్,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : నల్గొండ జిల్లా ప్రజలకు మేలు జరగాలంటే మూసీ ప్రక్షాళన తప్పనిసరి అని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అందరూ అభినందించాలని చెప్పారు. ప్రజలకు మంచి చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టిందని.. దీనిపై విమర్శలు సరి కాదన్నారు.



# అంబానీ చిన్న కోడలి బర్త్ డే పార్టీ.. సెలబ్రిటీల సందడి

**రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ చిన్న కోడలు రాధికా మర్చంట్ పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగాజరిగాయి.**



ముంబయి,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ చిన్న కోడలు రాధికా మర్చంట్ పుట్టినరోజు (అక్టోబర్ 16) వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముంబయిలో ఏర్పాటుచేసిన ఈ బర్త్ డే పార్టీలో అంబానీ బసభ్యులతోపాటు సినీ, క్రీడా రంగానికి చెందిన తారలు సందడి చేశారు. ఎం.ఎస్. ధోనీ, జాన్వీకపూర్, సుహానా ఖాన్, ఆర్యన్ ఖాన్, రణ్వీర్ సింగ్, అర్జున్ కపూర్, శిఖర్ పహారియాతోపాటు దర్శకుడు అట్లీ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రాధికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలను బాలీవుడ్ సోషల్మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఒరీ ఇన్స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఇవి నెట్టింట వైరల్ గా మారాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ఫార్మా దిగ్గజం వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్ల వివాహం ఈ ఏడాది జులైలో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. దాదాపు రూ.5000 కోట్ల ఖర్చుతో జరిగిన ఈ పెళ్లి వేడుకలో ప్రపంచదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# బేగంపేట ప్రకాశ్నగర్లో 700 కిలోల కుళ్లిన చికెన్ స్వాధీనం

**బేగంపేట ప్రకాశనగర్ లో 700 కిలోల కుళ్లిన చికెన్ స్వాధీనం చేసుకున్నారు.**

ప్రకాశ్నగర్,అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) : సికింద్రాబాద్ పరిధిలోని బేగంపేట ప్రకాశ్నగర్లో 700 కిలోల కుళ్లిన చికెన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ అధికారులు ఇక్కడి బాలయ్య చికెన్ సెంటర్ లో తనిఖీలు చేపట్టారు. మద్యం దుకాణాలకు చికెన్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. కుళ్లిన కోడి మాంసం, కొవ్వు పదార్థాలు, కోడి ఎముకలకు కెమికల్స్ కలిపి ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, మద్యం దుకాణాలకు అమ్ముతున్నట్లుగా నిర్ధరించారు. అనంతరం అధికారులు చికెన్ సెంటర్ను సీజ్ చేశారు.



ప్రతీకాత్మక చిత్రం

# ఉరుము ఉరిమి.. మంగళం మీద పడ్డట్లు..

## నంద్యాలలో కానీ రిజిస్ట్రేషన్.. బేతంచర్లలో ఎలా చేశారు?

- ఎనీవేర్ సిస్టంతో అక్రమ రిజిస్ట్రేషన్లు
- రూ.50 కోట్ల మున్సిపల్ ఆస్తుల అన్యాక్రాంతం
- చక్రం తిప్పిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ, కారు డ్రైవర్
- సూత్రదారులను వదిలేసిసబ్‌రిజిస్టర్ సునందను బలి చేసేందుకు యత్నం



నంద్యాల, అక్టోబరు 18,(రిపబ్లిక్ న్యూస్): ఎన్నో ఏళ్లుగా మున్సిపల్ శాఖ ఆధీనంలో వున్న దాదాపు రెండున్నర ఎకరాల భూమిలో అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతంమరెన్నో మలుపులు తిరుగుతున్నది.. ఈ వ్యవహారం ఉరుము ఉరుమి.. మంగళం మీద పడిందన్న చందంగా ఎవరో చేసిన నిర్వాకాన్ని అమాయకుల మెడకు చుట్టాలని చూస్తున్న వైనం సంచలనం రేకెత్తిస్తోంది. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించిన సునంద ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను చేసేందుకు నిరాకరించడంతో కొందరు వ్యక్తులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ కారు డ్రైవర్తో మిలాఖత్ అయి డీఐజీ కళ్యాణిని నేరుగా రంగంలోకి దింపి అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారాన్ని ఎనీవేర్ సిస్టం ద్వారా బేతంచెర్లలోఉన్న అప్పటి డిఐజి అనునయుడుసబ్‌నరిజిస్టర్ ఫైరోజ్ ద్వారా పని పూర్తి చేయించడం విస్మయానికి గురిచేసింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో దాదాపు రూ.50లక్షలు డీఐజీ డ్రైవర్ తీసుకొని ఈ తతంగాన్ని నడిపినట్లు సొంతశ-ాఖలోనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే కోర్టు వ్యవహారంలో ఉన్న ఈ భూమిని మున్సిపల్ శాఖ రెవెన్యూ రికార్డులో వారి పేరు నమోదై ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ శాఖ మొత్తం భూమి ఒకేసారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసేందుకు రెవెన్యూ రికార్డులు అవసరమని అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారాన్ని పూర్తి చేసేందుకు ఉన్న లొసుగుల ఆధారంగా 13దస్తావేజులు తయారు చేసుకొని రాత్రికిరాత్రి పనిముగించారు. ఈ వ్యవహారంపై డీఐజీ, డ్రైవరు వార్తలు రాయొద్దంటూ గత ప్రభుత్వ హయాంలో బెదిరింపులకు దిగడం, గతంలో ఓ మంత్రి పీఏతో ఫోన్ చేయించడం గమనార్హం.


నంద్యాల సబ్ రిజిస్ట్రార్ సునంద

### రూ.50 కోట్ల మున్సిపల్ ఆస్తుల అన్యాక్రాంతం

పట్టణంలోని ఎస్ బీఐ కాలనీలో గల సర్వేనెంబరు2313/1సిలో రెండు ఎకరాల పైబడిన స్థలం విలువ రూ.50కోట్ల వరకు ఉంటుంది. ఈ ఆస్తికి సంబంధించిన సర్వహక్కులు నంద్యాల మున్సిపల్ చైర్మన్ పేరిట మ్యుటేషన్ అయి ఉన్నాయి. ఇంతటి విలువైన ఆస్తుల వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాల్సిన మున్సిపల్ పాలకమండలి కానీ, అధికార గణం కానీ ఎందుకో నిర్లిప్తత ప్రదర్శించింది. తమ శాఖ ఆస్తిపై కన్నేసిన రాబందులు దాన్ని అన్యాక్రాంతం చేసేందుకు చక్రం తిప్పుతున్న విషయం మున్సిపల్ పాలకమండలికి, అధికార గణానికి తెలిసినప్పటికీ దాన్ని పరిరక్షించుకునే ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.చోద్యం చూస్తున్న మున్సిపల్ పాలకమండలి, అధికార గణం : దాత ఇచ్చిన ఆస్తిని కాపాడుకోవడంలో నంద్యాల మున్సిపాల్టీ విఫలమైనట్లు ఆరోపణలున్నాయి. గతంలో ఎప్పుడో నంద్యాల మున్సిపాల్టీకి సర్వహక్కులు దాఖలు పరుస్తూ వీలునామా ద్వారా సంక్రమింపజేసిన రెండు ఎకరాలకుపైగా ఆస్తి అన్యాక్రాంతమవుతుంటే అటు మున్సిపల్ పాలకమండలి కాని.. ఇటు అధికార యంత్రాంగం కాని చేష్టలుడిగిపోవడానికి కారణమేమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎస్బీఐ కాలనీలోని సర్వేనెంబరు2313/1సిలో రెండు ఎకరాల పైబడిన స్థలం నంద్యాల మున్సిపల్ చైర్మన్ పేరిట మ్యుటేషన్ అయి ఉన్నప్పటికీ ఇతరులు దాన్ని రిజిష్టర్ చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. నంద్యాల పట్టణంలో ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులు చాలినంత లేకపోవడం.. శాఖాపరమైన కార్యకలాపాల కోసం, ప్రజా అవసరాలకు ప్రభుత్వ విభాగంలోని పలు శాఖలు స్థలం లేక అవస్థలు పడుతున్నాయి. గత్యంతరం లేక ప్రైవేట్ భవనాలు, ఆస్తులను అద్దెకు తీసుకొని కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డున ఉండే ఎస్బీఐ కాలనీలోని రెండు ఎకరాలకు పైగా స్థలాన్ని మున్సిపల్ యంత్రాంగం చేజార్చుకునే స్థితికి చేరడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణ ప్రజలు నెలనెలా చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులు చెల్లించకపోయినా నానా యాగీ చేసే మున్సిపల్ శాఖ కోట్లాదిరూపాయల సొంత ఆస్తి అన్యాక్రాంతం అవుతుంటే చోద్యం చూస్తుండటం వెనుక వారికి కూడా ఏమైనా ముడుపులు ముట్టాయా అని పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసిన, చేయించుకున్న ఇరువర్గాలతోపాటు రిజిస్ట్రేషన్ చేసిన సంబంధిత శాఖ అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మారిన పరిస్థితుల్లో ఈ వ్యవహారం ఏ మలుపుతిరుగుతుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూ-స్తున్నారు.


### జిల్లా రిజిస్ట్రార్ పనిచేసే సమయంలో ఏసీబీ ట్రాప్ అయిన డీఐజీ

డీఐజీ కళ్యాణి గతంలో విశాఖపట్టణంలో జిల్లా రిజిస్ట్రార్గా పనిచేసే సమయంలో అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి పట్టుబడినట్లు సమాచారం. ఆ గండం నుంచి ఎలాగోలా గట్టెక్కిన కళ్యాణి అనంతరం కూడా తన తీరు మార్చుకోనట్లు తెలిసింది. వ్యవస్థలోని చిన్న చిన్న లోపాలను అనుకూలంగా మలచుకొని అడపాదడపా చేతివాటం ప్రదర్శించేవారనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆమె స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో డీఐజీ హెూదాలో పనిచేస్తున్నారు. ఇటీవల నంద్యాల పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించడంలో కీలకపాత్ర పోషించిన డీఐజీ కళ్యాణి తీరుపై తీవ్ర దుమారమే రేగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఈ భూ కుంభకోణంలో పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో నంద్యాల సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కానీ దస్తావేజులను బేతంచర్లలో రిజిస్టర్ చేసి ఈ భూకుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించిన అప్పటిసబ్‌రిజిస్టర్ ఫైరోజ్‌కు డిఐజి అండదండలు పుష్కలంగా ఉండటంతో నంద్యాలలో రిజిస్టర్ చేయడానికి తిరస్కరించిన సబ్‌రిజిస్టర్ సునందపై చర్యలు తీసుకొని అసలు దోషులను తప్పించాలని చూస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైన స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు బేతంచర్ల సబ్‌రిజిస్టర్ కార్యాలయంలోమోసపూరిత రిజిస్టర్‌కు సహకరించిన అధికారులను ప్రోత్సహించి ఆదేశాలు ఇచ్చిన అధికారులను విచారణ .జరిపి ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



### నంద్యాలలో కాని రిజిస్ట్రేషన్ బేతంచెర్లలో ఎలా అయింది ?

నంద్యాల పట్టణంలోని ఎస్బీఐ కాలనీలో గల సర్వేనెంబరు2313/1సిలోరెండు ఎకరాల పైబడిన ఆస్తిని దాని సొంతదారు నంద్యాల మున్సిపాల్టీకి సర్వహక్కులు కల్పిస్తూ వీలునామా రాసి ధారాదత్తం చేశారు. ఆ ఆస్తి విలువ ప్రస్తుతం కోట్ల రూపాయల్లో ఉండటంతో వీలునామా రాసిన యజమాని వారసుల్లో కొందరి కన్ను దానిపై పడింది. ఎలాగైనా ఆ ఆస్తిని సొమ్ముచేసుకోవాలనే ఎత్తుగడతో కొన్ని రకాల పత్రాలు సిద్ధం చేసుకొని నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే చట్టబద్ధంగా ఈ ఆస్తిని రిజిష్టర్ చేయడానికి వీల్లేదని సబ్‌రిజిస్టర్ సునంద ఖరాఖండిగా తేల్చడంతో వారు ఎనీవేర్ సిస్టంను ఆసరా చేసుకొని బేతంచెర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు.అయిన ఆ రిజిస్టర్‌ను సబ్‌రిజిస్టర్ సునంద రిజెక్ట్ చేయడం జరిగింది. అయితే నంద్యాలలో రిజిష్టర్ కాని ఆస్తి బేతంచెర్లలో ఎలా అయిందని.. ఈ తతంగంలో మతలబు ఏమిటని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన డీఐజీ కారు డ్రైవర్ తన పరపతిని ఉపయోగించి స్థానిక అధికారులపై వత్తిడి తెచ్చి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు విశ్వసనీ-యంగా తెలిసింది. ఈ వ్యవహారంలో దాదాపు రూ.50లక్షలు చేతులు మారినట్లు తెలుస్తోంది.


బేతంచర్ల ఎస్ఆర్ఓ ఫైరోజ్


డిఐజి కళ్యాణి

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1871 : ఇంగ్లీషు గణితశాస్త్రవేత్త, తత్త్వవేత్త, మెకానికల్ ఇంజనీరు ఛార్లెస్ బాబేజ్ మరణం (జ.1791).
- 1931 : విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ మరణం (జ.1847).
- 1956 : ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి మార్టినా నవ్రతిలోవా జననం.
- 1965 : ప్రముఖ ఇస్లామీయ పండితుడు. ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపకుడు డాక్టర్ జాకిర్ నాయక్ జననం.
- 1968 : ప్రముఖ భారత క్రికెటర్ నరేంద్ర హిర్వాణి జననం.
- 1976 : తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ మరణం (జ.1895).
- 2013 : ప్రముఖ రచయిత, రేడియో ప్రయోక్త, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ మరణం (జ.1927).


ఛార్లెస్ బాబేజ్


థామస్ అల్వా ఎడిసన్


మార్టినా


జాకిర్ నాయక్


నరేంద్ర హిర్వాణి


విశ్వనాథ సత్యనారాయణ


రావూరి భరద్వాజ

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## భారత్ రెండో ఇన్నింగ్స్ 450పై స్కోరు చేయడం ఖాయం: మాజీ క్రికెటర్

**తొలి ఇన్నింగ్స్లో తక్కువ స్కోరుకే పరిమితమైన టీమ్ ఇండియా.. రెండో ఇన్నింగ్స్లో భారీ స్కోరు చేస్తుందని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.**



న్యూజిలాండ్తో తొలి టెస్టులో భారత్ 46 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. బెంగళూరు పిచ్ తొలుత బ్యాటింగ్కు అనుకూలంగా ఉంది. దీంతో కివీస్ పేసర్లు చెలరేగిపోయారు. టీమ్ ఇండియాలో కేవలం రిషబ్ పంత్ (20), యశస్వి జైస్వాల్ (13) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. ప్రస్తుతం న్యూజిలాండ్ ఇప్పటికే దాదాపు 200ం ఆధిక్యం సాధించింది. దీంతో రెండో ఇన్నింగ్స్లో టీమిండియా భారీ స్కోరు చేస్తేనే టెస్టు ఓటమి నుంచి గట్టెక్కేది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్ రెండో ఇన్నింగ్స్ లో కనీసం 450కి పైగా పరుగులు చేస్తుందని వ్యాఖ్యానించాడు."మ్యాచ్ జరిగేకొద్దీ పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా మారుతోంది. కివీస్ బ్యాటర్లు మెరుగ్గానే ఆడుతున్నారు. దీంతో రెండో ఇన్నింగ్స్లో భారత్ కనీసం 450కి పైగా పరుగులు చేస్తేనే గెలుపుపై ఆశలు ఉంటాయి. టీన్ఇండియా సాధిస్తుందని భావిస్తున్నా. గతంలోనూ భారత్కు ఇలాంటి పరిస్థితులు రయ్యాయి. 2001లో ఆసీస్ పైనే విజయఢంకా మోగించింది. ఫాలోఆన్లో పడి మరీ ద్రావిడ్, లక్ష్మణ్ అసామాన్యమైన పోరాటంతో ఆస్ట్రేలియాకు భారీ లక్ష్యం నిర్దేశించింది. ఆ తర్వాత బౌలర్లు చెలరేగిపోయారు. టీమ్ ఇండియాను గెలిపించారు. ఇటీవల బంగ్లాపై కాన్పూర్ వేదికగా జరిగిన టెస్టులోనూ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కివీస్ తో తొలి ఇన్నింగ్స్ లో 46 పరుగులు చేసినంత మాత్రాన అధైర్య పడక్కర్లేదు. అదంతా జరిగిపోయింది. ఇక రెండో ఇన్నింగ్స్ గురించి మాత్రమే ఆలోచించాలి" అని చోప్రా వెల్లడించాడు."తొలి ఇన్నింగ్స్లో కివీస్ పేసర్లు కీలకపాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్ లో పిచ్ స్పిన్కు సహకరిస్తుంది. న్యూజిలాండ్ జట్టులో రచిన్ రవీంద్ర, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్ను ఎదుర్కొని పరుగులు చేయాలి. భారత జట్టులోని 8వ నంబర్ ఆటగాడు కూడా సెంచరీ సాధించిన సందర్భాలు ఉన్నాయి. ఆ స్థానంలో వచ్చే అశ్విన్ కూడా ఆరు శతకాలు బాదాడు. ఈసారి కూడా అలాగే ఆడితే కివీస్ ఎదుట మంచి లక్ష్యం ఉంచడం పెద్ద కష్టమేం కాదు" అని భారత మాజీ క్రికెటర్ వ్యాఖ్యానించాడు.